ఆత్మ రక్షణకు కరాటే నేర్చుకోవాలి

విజేతలకు బహుమతులను ప్రదానం చేస్తున్న చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహారెడ్డి, కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి

మేడ్చల్, నవంబరు 19: ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని మేడ్చల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మర్రి దీపికా నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం మేడ్చల్ పట్టణంలోని సుమంగళీ గార్డెన్స్‌లో యూనివర్సల్ 369 షటోఖాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి కరాటే, కుంగ్‌ఫూ, తైక్వాండో పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనంతరం విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, యూఎస్‌కేఏఐ 369 అసోసియేషన్ ఫౌండర్‌సాయికుమార్ పాల్గొన్నారు.

మేడ్చల్‌లో పోలీసుల కవాతు

ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్న ఏసీపీ వెంకట్ రెడ్డి, సీఐ నర్సింహా రెడ్డి తదితరులు

మేడ్చల్, నవంబరు 19: ఎన్నికల నేపథ్యంలో మేడ్చల్ పట్టణంలో ఏసీపీ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు. మేడ్చల్ పుర వీధుల్లో కవాతు నిర్వహించామన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ సీఐ నర్సింహారెడ్డి, డీఐ ప్రసాద్, ఎస్సైలు నవీన్ రెడ్డి, శంకర్ గౌడ్, నర్సింహ గౌడ్, కృష్ణయ్య, లావణ్య గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

నగర రూపురేఖలు మార్చిన ఘనత బీఆర్ఎస్‌దే..

- పలు విల్లాస్‌ల్లో మంత్రి మల్లారెడ్డి ప్రచారం
- స్థానికుల నుంచి అపూర్వ స్పందన

గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని ప్రెస్టేజ్ పార్కు గేటెడ్ కమ్యూనిటీలో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్ రూరల్, నవంబర్ 19: అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని, ప్రజలకు అవసరమయ్యే సౌకర్యాల కల్పనకు ఎల్లవేళలా కృషి చేస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి మల్లారెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని ప్రెస్టేజ్ పార్కు గేటెడ్ కమ్యూనిటీ, మైపీ, ఆంథోమ్ విల్లాస్‌ల్లో ఆదివారం మంత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తొమ్మిదిన్నర సంవత్సరాలుగా సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి దేశంలో ఎక్కడా జరుగలేదని, ప్రణాళికాబద్ధంగా చేసిన అభివృద్ధితో హైదరాబాద్‌నగరం రూపురేఖలు మారిపోయాయని అన్నారు. నగర శివారులో నివాసానికి అనుకూలంగా ఉన్న మేడ్చల్ నియోజకవర్గంలో వెలుస్తున్న బహుళ అంతస్తులు, గేటెడ్ కమ్యూనిటీలల్లో ప్రజలకు తగిన వసతుల కల్పన చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలంతా కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ గెలిపించాలని, సీఎం కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేసుకునేందుకు సహకరించాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎంపీపీ రజితా రాజమల్లారెడ్డి, గుండ్లపోచంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రభాకర్, జిల్లా రైతుబంధుసమితి అధ్యక్షుడు నందారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్లు మల్లికార్జున్ ముదిరాజ్, బాల్‌రాజ్, కో ఆప్షన్ సభ్యుడు దేవేందర్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్ గౌడ్, రాజమల్లారెడ్డి, జనార్ధన్ రెడ్డి, కాలనీ వాసులు శ్రీనివాస్‌రావు, వెంకటేశ్వర్ రావు, కిరణ్‌రెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కొండాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

కీసరలో మంత్రి మల్లారెడ్డికి మద్దతుగా ప్రచారం చేస్తున్న నేతలు

పోచమ్మకు ఘనంగా పూజలు

శామీర్‌పేట మండలం లాల్‌గడి మలక్‌పేట గ్రామంలోని ఎస్సీ వాడలో ఆదివారం ఘనంగా బోనాలు నిర్వహించారు. కులపెద్దలు, గ్రామస్తులతో కలిసి మాతమ్మ, పోచమ్మలకు పూజలు నిర్వహించిన వీరు సోమవారం ఎల్లమ్మ తల్లికి బోనాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

-శామీర్‌పేట, నవంబర్ 19

భక్తిశ్రద్ధలతో ఛఠ్ పూజలు

ఉత్తర భారతీయుల పవిత్ర పండుగ ఛఠ్ (షష్ఠి)పూజలు ఆదివారం శామీర్‌పేట పెద్ద చెరువు వద్ద భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.సూర్యాస్తమయంతో ప్రారంభమైన గంగాతర్పానాలు, మంగళ హారతులు సోమవారం తెల్లవారు జామున సూర్యోదయం మంగళ స్నానాలు, మంగళ తర్పనాలు, వాయినాల ఇచ్చిపుచ్చుకోవడంతో ముగుస్తుందని నిర్వాహకులు తెలిపారు. *-శామీర్‌పేట*

దేశ నిర్మాణంలో..టెక్నాలజీ పాత్ర కీలకం

జవహర్‌నగర్, నవంబర్ 19 : దేశ నిర్మాణంలో టెక్నాలజీ పాత్ర కీలకమని, మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రపంచంలో రోజురోజుకు విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయని సైయంట్ వ్యవస్థాపక చైర్మన్, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ బీవీఆర్ మోహన్‌రెడ్డి అన్నారు. సైన్స్, టెక్నాలజీతోనే అత్యంత వేగంగా ప్రజా అవసరాలను తీర్చవచ్చని పేర్కొన్నారు. ఆదివారం బిట్స్ పిలానీ క్యాంపస్‌లో ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ ప్రోగ్రాం విభాగం స్నాతకోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ బీవీఆర్ మోహన్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ప్రపంచమంతా టెక్నాలజీ వైపు చూస్తున్నదని, చంద్రుడిపై వ్యోమగామిని పంపించి అక్కడి వాతావరణం తెలుసుకోవడం సైన్స్, టెక్నాలజీతోనే సాధ్యమైందన్నారు.పొల్యూషన్‌ను తగ్గించేందుకు ఎలక్ట్రిక్ బైక్‌లను తయారు చేయడం అభినందనీయమని, యువతతోనే దేశ నిర్మాణం ముడిపడి ఉందని తెలిపారు. బిట్స్ పిలానీ ఛాన్స్‌లర్ డాక్టర్ మంగళం బిర్లా మాట్లాడుతూ... ఇంటిగ్రేటెడ్ కోర్సు దేశంలో ఎక్కడా లేదని, మొట్టమొదటిగా బిట్స్ పిలానీలో ప్రారంభించి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిందన్నారు. పలు విభాగాల విద్యార్థులకు గ్రాడ్యుయేట్ పట్టాలు అందజేశారు. వివిధ రంగాల్లో ప్రత్యేక ప్రతిభ కనబర్చిన 26 మందికి బంగారు పతకాలు అందజేశారు. స్నాతకోత్సవంలో900మంది వర్కింగ్ ప్రొఫెషనల్స్ పాల్గొని మోటావర్స్ టెక్నాలజీ ప్రాముఖ్యతను వివరించారు.కార్యక్రమంలో బిట్స్ పిలానీ వైస్ ఛాన్స్‌లర్ రాంగోపాల్ రావు, పలువురు ప్రొఫెషనల్స్, బిట్స్ పిలానీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

స్నాతకోత్సవంలో మాట్లాడుతున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ బీవీఆర్ మోహన్‌రెడ్డి

గర్భాలయంలో స్వామివారికి అభిషేకం చేస్తున్న భక్తులు

కీసరగుట్టలో భక్తుల సందడి

కీసర, నవంబర్ 19: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. కార్తీకమాసం మొదటి ఆదివారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు కీసరగుట్టకు విచ్చేశారు. క్యూలైన్లలో నిలబడి భక్తులకు స్వామివారిని దర్శించుకున్నారు. గర్భాలయంలో స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం చేశారు.భక్తులు కార్తీకదీపాలను వెలిగించారు. అలాగే కీసరగుట్ట ఆలయానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ దినేశ్‌రెడ్డి విచ్చేశారు. ఆలయ చైర్మన్ రమేశ్‌శర్మ ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఆయన స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో దినేశ్‌రెడ్డిని శాలువాతో ఆలయ చైర్మన్ ఘనంగా శాలువాతో సత్కరించారు.

శివలింగాలకు అభిషేకం చేస్తున్న భక్తులు స్వామివారి దర్శనం కోసం క్యూలైన్‌లో వేచిఉన్న భక్తులు